

# చాదస్తాల శిక్షాగారం

## మురగా జానకీరాణి

గేటు చప్పుడైంది. "ఎవరు?" అన్నది కిటికీ దగ్గర మంచంమీద కూర్చున్న కళ్ళజోడు మనిషి తాలూకు కంఠం- గేటు అతిమెల్లిగా, చప్పుడుకాకుండా తీశానని అనుకుంటున్న శాంత గతుక్కుమంది.

"ఎవరంటే- మాట్లాడరేం?" అని గట్టిగా అన్నది ఆ కంఠం. ఇంకా జవాబు రాకపోయేసరికి, "ఏం అబ్బాయి! మళ్ళీ వచ్చావేం? ఆ బక్కెట్లకు ఏడుంబావలా యిచ్చేసి పట్టుకుపోతావా? అదే ఆఖరుమాట అని చెప్పానుగా. ఏమంటావు?" అన్నది ఆ కంఠం.

ఇంక మాట్లాడకపోతే మెట్ల పక్కనున్న ఆ డొక్కు బక్కెట్లన్నీ ఏడుంబావలా యిచ్చి, నెత్తిన వేసుకుని వెళ్ళవలసి వస్తుందని భయమేసింది శాంతకి. గేటు గట్టి చప్పుడుతో మూసి, గది గుమ్మంలోకి వచ్చింది "నేను శాంతనండీ అమ్మమ్మగారూ! మా యింట్లో యీవేళ పూజ. మా అమ్మ మందారపూలు కోసుకుని రమ్మన్నదండీ!" అన్నది.

"మీ యింట్లో ఏంపూజ? మీ అక్కయ్య ఇంకా పురుడు రాలేదటే?" అన్నది అమ్మమ్మగారు- అంటే సుభద్రమ్మ- కళ్ళజోడు మనిషి.

"మా అక్కయ్య కొడుక్కి యీవేళ పేరు పెడుతున్నారండీ! సత్యనారాయణవ్రతం. మా బావ, వాళ్ళ అమ్మగారు, నాన్నగారు అంతా వచ్చారు- మందార పూలు అన్నీ ఆలస్యమైతే రాలిపోతాయండీ!" అన్నది శాంత, తన పేరుకి తగినట్లుగా.

"కొడుకు పుట్టాడా? ఎప్పుడే? మీ అమ్మ చెప్పిందికాదు. అయితే, పిల్లాడు మీ బావలా జీడిగింజ రంగా, మీ అక్కయ్యలా చామనచాయా?" అన్నది సుభద్రమ్మ.

"మా అమ్మలా తెల్లగావున్నాడండీ-ఆలస్య మైతే మా అమ్మ కోప్పడుతుంది" అంటూ యింక జవాబు కోసం ఆగకుండా, చెట్ల వేపుకి పరుగుతీసింది శాంత.

"ఒసేవ్ శాంత! మెట్ల మీద పడేసినట్టుంది ఆ రేకుసామాన్లు. బంగారంలాంటి బక్కెట్లన్నీ ఎవడేనా పట్టుకుపోతాడు. కాస్త లోపలకు పడేయమ్మా! ఊ, అయితే, యీ వేళైనా పెందరాళే చేస్తుందా మీ అమ్మ వంట? పిల్లాడికి పేరేం పెడుతున్నారు?" అంటూ సుభద్రమ్మ వెనకాల గట్టిగా అంటూనే వుంది.

ఈ లోపుగా శాంత మందారపూలు కోసుకుని ఆ ప్రక్కనే వున్న గన్నేరు గుత్తులూ, నీలాంబరాలు, నూరువరహాలు, సెంటు మల్లెలు, ఎర్ర చామంతులు తుంపుకుని, క్రింద రాలిన పారిజాతాలన్నీ వడినిండా ఏరుకుని యింకేమీ మిగల్లేదు కదా అని చుట్టూ చూసి, గేటు తీసి, ఢడాలున మూసి, యింటికి పరుగెత్తింది.

ఈ సారి గేటు చప్పుడు, గదిలో మడత మంచం మీద మేను వాల్చివున్న విశ్వనాథానికి వినబడింది. ఆయన రిటైరుమెంటుకు ముందు మూడు నెలలు సెలవు పెట్టి, యింట్లో నే వున్నాడు పేపరు కింద పడేసి, ఆయన ముందు గదిలోకి వచ్చి అత్తగారిని చూచి, "ఎవరా వచ్చింది?"

సుభద్రమ్మ కొంచెం ఆగి, "ఎవరొచ్చారు?" అన్నది. "అదే నేనూ అడిగేది. బక్కెట్లు లోపల పెట్టమన్నారు మీరు. పిల్లాడు దబ్బపండా అని అడుగుతున్నారు ఎవరా అని!" అన్నాడు విశ్వనాథం విసుగ్గా. ఆయన కసలు అత్తగారి చాదస్తం చూస్తే చాలా చీకాకు.

"దబ్బపండు కాదు, జీడిగింజ." అన్నది సుభద్రమ్మ కులాసాగా. అల్లుడు దూకుడు చూస్తే ఆవిడకు బొత్తిగా నచ్చదు.

విశ్వనాథం ఇంక సంభాషణ పెంచకుండా గుమ్మం వరకు వెళ్ళి "ఈ బక్కెట్లు, డబ్బాలు యిక్కడ పడేశారేం? వానకు తడిస్తే తగలడిపోవూ? ఎండకి ఎండి తుప్పుపట్టి పోతాయనైనా లేదు. ఈ గేటు తలుపు తీసే చక్కాపోయిందేం?" అంటూ పల్లవి, అనుపల్లవి చరణాలుగా సణుగుతూ మెట్లు దిగి గేటు తలుపు వేశాడు.

ఏదో ఉపన్యాసం, చర్చా కార్యక్రమాలు ఆరంభమయినాయని, లోపలున్న వరలక్ష్మి గ్రహించింది. సుభద్రమ్మకి ఆమె ఒక్కతే కూతురు కావడాన ముసలితనంలో వచ్చి వీరింటనే ఉండిపోయిందామె.

చేతిలో పని ముగించుకొని త్వరత్వరగా బయటికి వచ్చి, "ఏమిటండీ అంటున్నారు?" అన్నది వరలక్ష్మి.

"నేనేమన్నానిప్పుడు?" అన్నాడు విశ్వనాథం. చుట్టూ చెట్ల వేపు చూసిన వరలక్ష్మి "పసిమొగ్గలు కూడా తుంపుకొని పోయిన

ట్లుంది ఏమండీ, యీ బక్కెట్లను చూడ ఏడురూపాయలిస్తారట. ముప్పై రూపా అవుతాయి కొనబోతే." అన్నది ఆ బక్కె సవరిస్తూ. రెండు నెలలుగా పాత సీ కొనేవాళ్లకీ, వరలక్ష్మికీ ధరవిషయంలో ప్రాయం కలవక, అవి పెరట్లోకి, ము వీధిలోకి ప్రయాణం చేస్తున్నాయి.

"ఇదిగో చూడు, ఈ గేటు గొళ్ళెం తీసి డల్లా రంగు పెళ్ళలుగా వూడివస్తోంది. దండుగలే. ఏమిటంటావు?" అన్నాడు.

వరలక్ష్మి యథాశక్తి తను అన్న ఏదో మర్చిపోయి, "నేనా, నేనేమిటన్నా?" అన్నది.

"బక్కెట్టుకి ఏడు రూపాయలిస్తానన్నా ఏదో అన్నావుగా నీ మతి మండినట్టే డెబ్భైరూపాయలవుతాయికొనబోతే. కెళ్ళి ఏదైనా చూసి వస్తేగా?" అని నాథం భార్య తెలివి తక్కువతనాన్ని తించాడు.

"అబ్బో డెభ్భై రూపాయలే! నయ మా అమ్మ ఏడుం పావలా అంటే యిచ్చే మనే అనుకున్నాను. లోపల పడేయండి. డేనా చేతబుచ్చుకుని పోతాడు" అన్నదా

సుభద్రమ్మ రామకోటి వ్రాస్తూనే సంభాషణవిని, తన మామూలు అయోమ ధోరణిలో, "పోనీ అరుస్నర యిస్తాడే యిచ్చేసి, రెండు కొత్త బక్కెట్లు తెమ్మను" అని ఒక సలహా పారేసింది.

ఈ చచ్చు సలహాకి భర్త ఏమంటాడో వరలక్ష్మి ఆయన వంక చూసింది. ఆయ లోపుగా పడక్కుర్చీలో పడేసిన యిం పేపరు కనబడింది. "ఈవాల్టిదేనా చూశారా అతణం! పన్నెండో పేజీ నేల పడహారో పేజీ చింతపండులాగ నలిగిపో ఒకటో పేజీ అయిపేలేదు. హూ! వస్తు ఒక విలువ ఏడిచిందా యీ కొంపలో" అంటూ కాలేజీకి వెళ్ళిపోతూ ఆ పేపరు పడేసిన కూతురు మీద విసుక్కున్నాడు.

వరలక్ష్మి యీలోగా లోపలికివెళ్ళి, చీరె సింగారించుకుంది. "అన్నీ మూతలు పీటవాల్చి వుంచాను. వడ్డించుకొని యండి. పోనీ యిరుగు, పొరుగుకదా పిలిచ వెడదామని వుంటేగా? ఒంటెత్తు మనుష్యు ఎవరు చెప్పగలరు?" అన్నది తలదువ్వు యిన్ని పూలు తురుముకుంటూ.

విశ్వనాథం ఒక్కక్షణంచూసి, "ఏ నువ్వనేది? సబ్జెక్టు, రిఫరెన్స్ లేకుండా మా డుతావుకదా. ఒహో! పక్కవారింట్లో సాల భోజనమా? నువెళ్ళిరా. కరువుపూజ వ్రతాలేమిటి, విందులేమిటి? తినేది సొమ్మయినా, బాధే— అందుకే రానన్నా" ఆయన చెట్టుచెట్టూ పరికిస్తూ, ఎండాక

# "స్పీ ఈ ఈడూ సూయిసైడూ"

వేడి నీళ్ళు కాగి కాగి
మంట నార్పి వేస్తాయి

ప్రగతి రథం ప్రయాణించి
వేవేగమే సాగుతుంటే
పాత కొత్త రాతి యుగాలూ,
ఇత్తడి, ప్లాస్టిక్, స్టెయిన్‌లెస్ స్టీలు

బిడ్జిలూ, డామ్లూ, బారేజీలూ,
రైళ్ళూ, కార్లు, హెలికాప్టర్లు,
హోవల్ క్రాఫ్టూ, హైడ్రో ఫాయిల్
టెలీటైప్సూ కంప్యూటర్సూ.

మైక్రో మెక్రా, మెక్రా మైక్రో
ఎస్టీడీలో మాస్కో న్యూయార్క్
ఐ సీ బీ యెం రాకెట్సూ
ఆటం కోబాల్ట్ న్యూట్రాన్సూ (బాంబ్సు)
మానవ మేధకు అవధేలేదు

అడవులు పోయి గడపలు పెరిగాయ్
పోతే పోనీ యీ కో బాలెన్సు

ఫాక్టరీ గొట్టం, కార్బొగాస్లూ,
ఫెర్టిలైజర్, పెస్టిసైడూ,
కాలుష్యం కాలుష్యం
ప్రకృతి అంతా కాలుష్యం.

100 X 1 = 1 X 100
శిఖరం తరిగితే మైదానం
గెయిన్ బాండ్ విడ్తు కాన్స్టెంటూ
మంది పెరిగితే మజ్జిగ పల్చన

ఓ జోన్ లేయర్ మందం తగ్గితె
మనలను మాడ్చును సూర్యుని వేడి

స్పీడును కోరే మానవుడా నువ్
భావిని గూర్చి పరికపించకు
నశించనీ మన నాగరికతని
అపుడవుతుందింకో కొత్త చరిత్ర

"రాయని"

రాల్చేస్తూ, కిటికీ చువ్వలు, వాటి తలుపులు చూస్తూ, తన కష్టార్జితం తాలూకు పైసాపైసా సొమ్మున్నూ గురించి ఆప్యాయత పడిపోతున్నాడు.

వరలక్ష్మి తల్లికి అన్నంపెట్టి, అన్నీ సవరించుకొని యివతలకివచ్చి, "అమ్మా తలుపు జేరవేసుకో. ఏమండీ, మీరు తిన్నాక పెరుగు, నెయ్యి లోపల అలమారలో పెట్టండి. మాయదారి పిల్లి కాపలావేసే వుంటుంది.

పెరట్లో కొత్తతువ్వాలు ఆరేసినట్లున్నారు-లోపలపడేయండి. వాన చినుకులు పడతాయేమో మడతమంచం లోపలికి యీడవండి. ఈ బక్కెట్టు, మీ భోజనమైనాక లోపల పెట్టండి." అంటూ కొద్దిగా పని పురమాయింపులుచేసి, పక్కింటికి భోజనానికి బయలుదేరింది.

విశ్వనాథం భోజనం చేశాక, పెరట్లో కొట్టుగది తాళం తీసి, అందులో, సామాను సవరించసాగాడు. పాతబల్ల, కుర్చీలు, రేకు పెట్టెలు, వూడిన గొళ్ళేలు, విరిగిన తలుపు చెక్కలు అలా చిన్న మ్యూజియమ్ వుంది ఆ గదిలో. తలుపులు తీసి సర్దినవే సర్దుతున్నాడు.

ముందు గేటు చప్పుడైంది. ఈలపాట పాట వినిపించింది. కిరణ్మయి వస్తూనే పుస్తకాలు కుర్చీలో గిరవాటేసి, యింకా గట్టిగా ఈలపాట సాగించింది. సుభద్రమ్మ తలెత్తి చూచింది. 'ఆడపిల్ల, రౌడీలా ఈల వేస్తుంది. ఆ తల్లయినా చెప్పదు'. అన్న భావంతో నోరు ఆడించింది, కోపంతో ఆడుతున్న అమ్మమ్మ దవడలు చూచి కిరణ్మయి, "హల్లో అమ్మమ్మా!" అంటూ ఆమె బుగ్గలు పుణికింది.

అంతతో అలకతెచ్చుకుని "ఎన్ని సార్లు చెప్పాలి? ఆ డొక్కు బకెట్లు వీధిలో ఎదురుగా పెట్టొద్దని, రాగానే మూడ్ అంతా పాడు. అవతల పారేస్తానిసారి!" అన్నది గట్టిగా.

ఈలోగా శాంత ఒక గిన్నె ప్లేటు మూత తోపట్టుకొని వచ్చింది. అవి కిటికీలో పెడుతూ "కిరణ్! మా అమ్మ నిన్ను రమ్మంది భోజనానికి" అన్నది.

"ఓహ్! మీయింట్లో ఈవేళపూజకదూ, తమ్మన్నావు కానీ, యివేమిటో పట్టుకొని వచ్చావు, తినేయడానికేగా!" అని ప్లేటు మూత తీసి, ఇంత రవ్వకేసరి నోట్లో పడేసుకుంది. సుభద్రమ్మ కోపం తాటాకు మంటలా మళ్ళీ అంటుకుంది. "అది ప్రసాదం కదా! వీధిలో అడ్డమైన వాళ్ళతో తిరిగొచ్చి, ఆ బట్టలయినా విడువకుండా తినడం! ఆతల్లయినా ఎప్పుడూ చెప్పదు యిలాంటివి చేయకూడదని."

"అమ్మమ్మగారు! మీకు యిమ్మన్నారండీ మా అమ్మ. కిరణ్, నిన్నూ రమ్మన్నది మా అమ్మ-భోజనానికి రా" అని చేయి పట్టుకుంది.

కిరణ్మయి భుజాలెగరేసి, "నా[ ] బోర్ బాబూ పూజలంటే - ఈ స్వీటుకి [థ]ాంక్సు చెప్పు" అన్నది. తను శాంతవంక చ[ూ]డకుండా "అమ్మమ్మా-ఈ బక్కెట్లు గోడవ[ ] పారే యనా ?" అన్నది.

"నాకు తెలియదు తల్లీ, మీనాన[్న] [అ]డుగు, మీ అమ్మను అడుగు — శాంతా, [నా]కిరణ్ రాదమ్మా పూజకి, ఆ మాటే మీ అమ్మతో చెప్పమ్మా" అన్నది. శాంత చిన్న[బు]చ్చుకుని, బయటికి నడిచింది.

పెరట్లోకి చూసింది కిరణ్. పర[మ] డొక్కు సామాన్ల స్టోరు రూమ్ దగ్గర, నాన[్న] కనబడే టప్పటికి చక చకా పరుగెత్తుకుని వె[ళ్ళింది].

"డాడీ ఏమిటీ యీ కచరా అం[తా]? పారే యాల్సిందే మొత్తం అంతా ? పావ[ు] దూరి కూచున్నా తెలియదు. ఎన్నిసార్లు చెప్పినా చూడండి డాడీ, అమ్మ, అమ్మమ్మ కలిసి ఆ చెత్త బక్కెట్లు పెరటిలో పెడతారు. మొన్న మా లతా, గీతా వచ్చినప్పుడు కా[లు]కి తగిలి, క్రింద పడేంత పనైంది. ఇదేమిటే యి[ద] మ్యూజి యం అని నవ్వారు కూడా." అన్న[ది] కిరణ్, గారాలు పోతున్నట్టు.

మ్యూజియమ్ అనడానికి కావల[సిన] అన్ని హంగులూ వున్నాయి ఆ గదికి. [పా]తనాటి హెచ్. ఎమ్. వి. గ్రామఫోనుగొ[ట్ట]ం, ఆ పక్కనే వెడల్పాటి చెక్కపట్టీల [ప]డకకుర్చీ, దానివళ్లో ముద్దుగా వ్యాక్షేశం వాన గుంటల పీట, గోడలకొక్కెం చిలుకకొయ్య, ఉత్త రాలు దాచుకునే అర చెక్కపెట్టె, తాపుస్త కాలు దాచుకొనే పెట్టె [ఉ]న్నాయి. వాటిని తీరుగా వర్దాలని ప్రయత్నిస్తు[న్న] విశ్వ నాథం, పక్కే కపృత్రిక మాటలు ఏవ ఆకాశ వాణిలా వినబడి,

"ఏమిటమ్మా అంటున్నావు ?"


"ఏమిటేముందాన్నా! లతా గీతా [న]వ్వారు మొన్న యీ సామానుచూచి అం[టు]న్నాను. మీరు ముందు బయటికిరండి" అన్న[ది]

"లతా, గీతా వచ్చారా? ఏరీ?" [అ]న్నాడా యన.

"మీరు ముందివతలకురండి. ఒక [అ]గ్గిపుల్ల గీచి, ఆ సామాను మీద పడేస్తాను" అ[ం]ది బిగ్గ రగా. కళ్ళజోడు పెట్టుకున్నవాం[డి] చెవులు విన్పించవన్న దురభిప్రాయం వున్న యువ మేధావి కాబట్టి, కిరణ్ కి అల్లా అ[న]డం అల వాటైంది.

విశ్వనాథం యీసారి ముఖం [చి]ట్లించి, "ఏరేలే - వున్నవన్నీ తగులబెట్టుకుం[టే], రేపు కోవటేతే వేలరూపాయలు కావాలి తె[లు]సా?" అన్నాడు.

"ఆ గ్రామఫోను గొట్టం, యీ చె[క్క]పెట్టె పాత తెలుగు పేపర్లు యీ ట్రం[కు] పె[ట్టె] అంతా మనం మళ్ళీ ఎందుకుకొంటాం [డా]డ[ీ] మీరసలు రెండు రోజులు ఆఫీసుకి వెళ్ళిపోండి-నేను పట్టి స్తాను వీటి పని" అన్నది కిరణ్మయి.



"మీకసలు వస్తువుల విలువ తె[లి]యదమ్మా కిరణ్! మీరు పెద్దయి సంపాదిస్తే [తె]లుస్తుంది" అన్నాడాయన కూతుర్ని పరి[శీ]లించుకోవా లన్న ధ్యాసతో "మీ అమ్మ [వ]చ్చినట్లుంది చూడు- గేటు చప్పుడైంది." అన్నాడు.

నిజంగానే వరలక్ష్మి వచ్చింది. [గు]డి[కి] వెళ్ళి ఆవిడ చేతిలోని అరటిపండు గుంజుకుని, గుటుక్కుమని రెండు ముక్కలు చేసి మింగే సింది. ఆవిడ గది గుమ్మంలోకి వస్తూనే "కిరణ్ ఆ దిక్కుమాలిన బ్లూ పాంట్ [పా]రేయమని ఎన్నిసార్లుచెప్పాలి? వెలిసిపోయి, బి[గు]వైపోయి ఆ పాంట్ ఏం ఫ్యాషనే, నీ తల[కా]య!— ఇలా చూడు యీ రాళ్ళు, ఎం[డు]కులు అన్నీ పోగుచేసుకొచ్చావు. అలమారులో [పె]ట్టు. భరిణె తీస్తే అవన్నీ నా నెత్తిన పడ్డాయి. కాలేజీకి వచ్చావు గానీ నీకు బుద్ధి ఎప్పుడొస్తుందే? ఆ బొమ్మల పత్రికల్లో పాడు బొమ్మలన్నీ కత్తిరించి మంచంమీద పోశావు - నాన్నగారికి కాస్తుంటే చేతిలో దిగబోయేది కత్తెర మొన !" అంటూ చీరె మార్చుకుంటూ, పరంపరగా ఆమె చేస్తున్న ఆరోపణలన్నీ నిజమేనని గ్రహించిన కిరణ్మయి— గారాలు పోదాము, దబాయింపుకు ఉపక్రమిద్దాము అని తల్చుకునే లోగా వీధిలోంచి ఒక కేక వినబడింది.

"ఏమ్మా అరున్నర యిస్తాను, యిస్తావా" అంటూన్న సీసాల డబ్బాల వాడి కేక విన బడింది.

"ఏడున్నర యిస్తే పట్టుకెళ్ళు. లేకపోతే మా సామాను మాకు బరువా ఏమిటి?"అంటూ సుభద్రమ్మ జవాబు. కిరణ్మయి బయటికి పరు గెత్తుకుని వెళ్ళింది.

లోపల్నుంచి వరలక్ష్మి "ఏడున్నర కాదు! తొమ్మిది రూపాయలకి తక్కువైతే యివ్వ ద్దన్నాడు మీ అల్లుడు...." అన్నది. ఆమె కిరణ్మయి గదిలోని చెత్త అంతా ఒక మూలకి తోసే ప్రయత్నంలో వుంది.

వీధి వేపుకి వెళ్ళిన కిరణ్మయి, రెండు నిము షాల్లో లోపలికివచ్చి, "అమ్మా — యివిగో, తొమ్మిది రూపాయలిచ్చాడు." అని తల్లి చేతిలో పెట్టింది నోట్లు.

"అరె-ఎల్లా ఇచ్చాడు కిక్కురు మనకుండా! బలేబేరం ఆడావే!" అంటూ సంబరపడిపోతూ, దగ్గరకు వెళ్ళి "చూడవే అమ్మా - కిరణ్ ముఖంచూస్తే వాడికీ యివ్వ బుద్ధయింది" అని గట్టిగా అరుస్తూ చెప్పింది.

"ఆ! నే చెప్పలే? వాడే వస్తాడు తిక్క తిరిగి అని" అంటూ నవ్వింది ఆమె — శాంత పట్టుకొచ్చిన పిండి వంట ఏమిటోనని చూస్తోంది ఆవిడ, మడిమాట మర్చిపోయి.

మరునాడు కాంటీన్ లో స్నేహితులకి టీ యిప్పించడం మానేసి, రెండు రూపాయలు, డొక్కు డబ్బా అక్కౌంటులో కలిపేసి, ఆ చెత్త విజయవంతంగా వదుల్చుకున్నందుకు కిరణ్మయి మనస్సులోనే తన వీపు తను తట్టు కొంది. చిరునవ్వు కూడా మనస్సులోనే.

అంతకంటే ముందే తను దాచుకొన్న సినీ స్టారుల బొమ్మలన్నీ చెత్తబుట్టలో అమ్మ దిమ్మరించేసి,చెత్త వదల్చుకొన్న సమాచారం తెలిస్తే,ఆవిడ నవ్వు, పాతాళానికిపోయేది.*